# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

VC NEWS

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ బుధవారం 10 సెప్టెంబర్ 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:03 సంచిక: 43

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## ఎపిలో పిడుగులతో కూడిన వర్షం

## ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి

- వరదలు, వర్షాల వల్ల దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఆదుకోండి
- రుణాల రీ స్ట్రక్చర్‌కు అనుమతించి భారం తగ్గించండి
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలమ్మకు సిఎం రేవంత్ వినతి



2లో..



2లో..

### 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

ఏర్పాట్లను సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు



2లో..

### వేగంగా శాసనమండలి పునరుద్ధరణ పనులు

పరిశీలించిన గుత్తా సుఖేందర్,స్పీకర్ గడ్డం ప్రసాద్ రావులు




# గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత

- మెయిన్స్ పునః మూల్యాంకనం చేయండి
- కుదరకపోతే తిరిగి పరీక్ష నిర్వహించంది
- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు ఆదేశం

గ్రూప్-1 మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని, పరీక్షలను రద్దు చేయాలని కోరుతూ కొందరు.. ఇప్పటికే ఎంపిక ప్రక్రియ పూర్తయి ఉత్తర్వుల దశలో ఉన్న పరీక్షలను రద్దు చేయరాదంటూ ఎంపికైన అభ్యర్థులు మరికొందరు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్లపై జులై 7న న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు వాదనలు విన్నారు. ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించారు.

2లో..



# ఉప రాష్ట్రపతిగా సిపి రాధాకృష్ణన్ ఘన విజయం

దిల్లీ: ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ గెలుపొందారు. మొత్తం 781 మంది సభ్యులకుగాను 767 మంది పార్లమెంట్ సభ్యులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. భారత రాష్ట్ర సమితి, బీజేడీ, శిరోమణి అకాలీదళ్ సభ్యులు ఓటు వేయలేదు. ఉప రాష్ట్రపతి అభ్యర్థులుగా ఎన్డీయే తరఫున సీపీ రాధా కృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పోటీ చేశారు. ఉపరాష్ట్రపతి కోటా విజయానికి కావాల్సిన ఓట్లు 377 కాగా.. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు, సుదర్శన్‌రెడ్డికి 300 ఓట్లు పోలయ్యాయి. 14 మంది ఎంపీలు గైర్హాజరయ్యారు. పోలైన మొత్తం ఓట్లలో 15 చెల్లనివిగా గుర్తించారు. దీంతో 152 ఓట్ల మెజార్టీతో రాధాకృష్ణన్ గెలుపొందినట్టు రాజ్యసభ సెక్రటరీ ప్రకటించారు. పార్లమెంట్ నూతన భవనంలోని 'ఎఫ్-101 వసుధ'లో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్.. సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. సాయంత్రం 6 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టారు.భారత 17వ ఉప రాష్ట్రపతిగా ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ పూర్తి పేరు చంద్రపురం పొన్ను స్వామి రాధాకృష్ణన్.

## హిమాచల్ వరద ప్రాంతాల్లో ప్రధాని ఏరియల్ సర్వే

తోణ సాయంగా 1500 కోట్లు ప్రకటించిన ప్రధాని



న్యూఢిల్లీ: భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమైన హిమాచల్ ప్రదేశ్ కు తక్షణ సాయం కింద ప్రధాని మోదీ రూ.1500 కోట్ల సాయం ప్రకటించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత, కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పరిస్థితులను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. ఈ క్రమంలోనే మృతుల బంధువులకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు. హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే అనంతరం ప్రధాని మోదీ కాంగ్రాలో ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు, గవర్నర్ శివప్రతాప్ శుక్లా తదితరులతో సమావేశమయ్యారు. సహాయక, పునరావాస చర్యలను సమీక్షించారు. నష్టాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా వరద బాధితులను పరామర్శించారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రం వెన్నంటే ఉంటామని.. వరద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు అన్ని విధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. సహాయక చర్యల్లో నిమగ్నమైన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సైన్యం, రాష్ట్ర యంత్రాంగం సేవలను ప్రధాని మోదీ ప్రశంసించారు. ఇదిలా ఉండగా.. వరద నష్టాలను అంచనా వేసేందుకు కేంద్ర బృందాలు ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్ లో పర్యటించాయి.



2లో..

# నేపాల్‌లో రాజకీయ సంక్షోభం

వరుసగా మంత్రుల రాజీనామాలు

ఇప్పటికే ముగ్గురు మంత్రుల రాజీనామా

దేశం విడిచేందుకు ప్రధాని ఓలి సిద్ధమైనట్లు వార్తలు

# గ్రీన్‌ఫీల్డ్ రహదారి మంజూరు చేయండి

- ఆర్ఆర్ఆర్ (నార్త్) పనుల ప్రారంభానికి అనుమతులివ్వండి
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వినతి



కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో చర్చిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

దిల్లీ: తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్ట్ వరకు 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి వెంటనే అనుమతులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్ర రహదారులు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. ఆయన మంగళవారం రాత్రి గడ్కరీతో సమావేశమై రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల నిర్మాణం, అనుమతులు, పనుల వేగవంతంపై చర్చించారు. "హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు(నార్త్)కు 90 శాతం భూ సేకరణ పూర్తయింది. వెంటనే ఆర్థిక, క్యాబినెట్ అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభించండి. ఈ రింగ్ రోడ్డుకు సమాంతరంగా ఆర్ఆర్ఆర్ (సౌత్) పనులు చేపట్టడానికి వీలుగా అన్ని అనుమతులు మంజూరు చేయాలి. శ్రీశైలంతో హైదరాబాద్‌ను అనుసంధానించే మన్ననూర్-శ్రీశైలం రహదారి అమ్రాబాద్ టైగర్ రిజర్వు పరిధిలో ఉంది. అందువల్ల నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలి. ఈ కారిడార్ పూర్తయితే ఏపీలోని కృష్ణపట్నం రేవుతో పాటు మార్కాపురం, కంభం, కనిగిరి, నెల్లూరులకు రాకపోకలు సులువవుతాయి. అలాగే రావిర్యాల-ఆమనగల్లు-మన్ననూర్ నాలుగు వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారిని నిర్మించాలి.

### హైదరాబాద్-మంచిర్యాల మధ్య...

హైదరాబాద్-మంచిర్యాల మధ్య ఉన్న రాజీవ్ రహదారిపై వాహన రద్దీ అధికంగా ఉన్నందున నూతన గ్రీన్‌ఫీల్డ్ రహదారిని మంజూరు చేయండి. సీఆర్ఐఎఫ్ కింద రూ.868 కోట్లతో ప్రతిపాదించిన రహదారుల పనులకు ఆమోదం తెలపండి" అని గడ్కరీకి సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తులకు గడ్కరీ సానుకూలంగా స్పందించినట్లు సీఎం కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. "సీఆర్ఐఎఫ్ పనులకు వారంలోపు అనుమతులు ఇస్తాం. భారత్ ఫ్యూచర్ సిటీ-అమరావతి-బందరు పోర్ట్ గ్రీన్‌ఫీల్డ్ రహదారికి సంబంధించి మా శాఖ అధికారులను హైదరాబాద్‌కు పంపుతా. ఈ అంశంపై అధికారులతో ఈ నెల 22న హైదరాబాద్‌లో సమీక్ష నిర్వహిస్తాం" అని గడ్కరీ తెలిపారని సీఎంవో పేర్కొంది. రేవంత్ బుధవారం ఉదయం 10 గంటలకు కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలవనున్నారు.

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

## గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత

హైదరాబాద్: గ్రూప్-1 మూల్యాంకనం, ర్యాంకింగ్ లిస్ట్‌పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మార్చి 10న ఇచ్చిన ఫలితాల ఆధారంగా ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది. సంజయ్ వర్సెస్ యూపీఎస్సీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం పునఃమూల్యాంకనం జరపాలని టీజీపీఎస్సీని ఆదేశించింది. ఈ ప్రక్రియను 8 నెలల్లోపు పూర్తిచేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇలా చేయని పక్షంలో మెయిన్స్ పరీక్షలు రద్దు చేయాల్సి వస్తుందని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది.గ్రూప్-1మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని, పరీక్షలను రద్దు చేయాలని కోరుతూ కొందరు.. ఇప్పటికే ఎంపిక ప్రక్రియ పూర్తయి ఉత్తర్వుల దశలో ఉన్న పరీక్షలను రద్దు చేయరాదంటూ ఎంపి-కై-న అభ్యర్థులు మరికొందరు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్లపై జులై 7న న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు వాదనలు విన్నారు. ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించారు. పునఃమూల్యాంకనం సాధ్యం కాకపోతే ఎనిమిది నెలల్లో మళ్లీ మెయిన్స్ పరీక్షలను నిర్వహించాలని స్పష్టం చేసింది. దీంతో ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్ అయిన అభ్యర్థులకు చుక్కెదురైనట్లయింది. ఈ పిటీషన్లపై జూలై 7న వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వ్ చేసింది. 2023 అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరిగిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 21 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆ పరీక్షల ఫలితాలను టీ-జీపీఎస్సీ ఈ ఏడాది మార్చి 10న విడుదల చేసింది. ఈ ఫలితాల్లో అభ్యర్థులకు వచ్చిన మార్కులపై అనేక అనుమానాలు తలెత్తాయి. పరీక్షల్లో జెల్ పెన్నులు వాడటం, కోఠి మహిళా కాలేజీలో పరీక్ష రాసిన అభ్యర్థుల్లో ఎక్కువ మంది సెలెక్ట్ కావడం, తెలుగు మీడియం అభ్యర్థులు తక్కువగా ఎంపిక కావడం, కేవలం 2 సెంటర్ల నుంచే టాపర్లు ఉండటం తదితర అంశాలపై పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. ఈ వివాదంపై సుదీర్ఘ విచారణ జరిపిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు తన తీర్పును వాయిదా వేస్తున్నట్టు- జూలై 7న ప్రకటించారు. తాజాగా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా రీవాల్యుయేషన్ జరిపించాలని టీ-జీపీఎస్సీని ఆదేశిస్తూ తీర్పునిచ్చారు.

## నేపాల్‌లో రాజకీయ సంక్షోభం

ఖాట్మాండు:బంగ్లాదేశ్ తరవాత ఇప్పుడు నేపాల్ రాజకీయ సంక్షోభంలో చిక్కుకుంది. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తాజాగా కీలక పరిణామం చోటు- చేసుకుంది. నేపాల్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తినట్లు తెలుస్తోంది. హిమాలయ దేశం నేపాల్‌లో సామాజిక మాధ్యమాలపై ప్రభుత్వం నిషేధం విధించడాన్ని నిరసిస్తూ ఆ దేశ యువత చేపట్టిన నిరసన హింసాత్మకంగా మారింది. వేలాది మంది జనరేషన్ జెడ్ ఆందోళనకారులు సోమవారం దేశ రాజధాని కాఠ్మాండులో చేపట్టిన ఉద్యమం రణరంగాన్ని తలపించింది. ఈ నిరసనల్లో 20 మంది ప్రాణాలు కోల్పోయారు. 300 మందికిపైగా గాయపడ్డారు. యువత హింసాత్మక నిరసనల నేపథ్యంలో సామాజిక మాధ్యమాల నిషేధంపై నేపాల్ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఫేస్‌బుక్, ట్విటర్, వాట్సాప్‌తోసహా 26 సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను నిషేధిస్తూ ఈ నెల 4న తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నట్లు ప్రకటించింది. అయినప్పటికీ నిరసనలు చల్లారట్లేదు. మరోవైపు రాజధాని సహా పలు ప్రధాన నగరాల్లో సైన్యం మోహరించింది. ఆ దేశ ప్రధాని కేపీ ఓలి రాజకీయ సంక్షోభంలో ఇరుక్కున్నారు. ఇప్పటికే పలువురు కేబినెట్ మంత్రులు రాజీనామా చేశారు. హోంమంత్రి రమేష్ లేఖక్ అధికారికంగా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. కేబినెట్ సమావేశంలో లేఖక్ తన రాజీనామాను ప్రధాని ఓలికి సమర్పించారు. ఆ తర్వాత వ్యవసాయ శాఖ మంత్రి రామ్‌నాథ్ అధికారి, ఆరోగ్య శాఖ మంత్రి ప్రదీప్ పౌడేల్ కూడా తమ పదవులకు రాజీనామా చేశారు. దీంతో నేపాల్‌లో రాజకీయ సంక్షోభం నెలకొనే పరిస్థితి తలెత్తింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో నేపాల్ ప్రధాని కేపీ ఓలి దేశం విడిచి పారిపోయేందుకు సిద్ధమైనట్లు- వార్తలు వస్తున్నాయి. ఆయన దుబాయ్ కి వెళ్లేందుకు రెడీ అవుతున్నట్లు- సమాచారం. హిమాలయ ఎయిర్‌లైన్స్ అనే ప్రైవేట్ విమానయాన సంస్థకు చెందిన ÷-లఫైట్‌లో ఆయన దుబాయ్ వెళ్లేందుకు సిద్ధమైనట్లు- తెలిసింది. ఆయన ఇప్పటికే ఉప ప్రధాన మంత్రికి తాత్కాలిక బాధ్యతలు కూడా అప్పగించినట్లు- మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. అయితే, ఓలి వైద్య చికిత్స నిమిత్తం దుబాయ్ వెళ్తున్నట్లు- ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ 4వ తేదీన నేపాల్ ప్రభుత్వం సోషల్‌మీడయాపై నిషేధం విధించింది. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా సోషల్ మీడియా మద్దతుదారులు ఆందోళనలకు పిలుపునిచ్చారు. వారి పిలుపుమేరకు యువత సోమవారం భారీ ఎత్తున నిరసనలు నిర్వహించారు. ఆ దేశాధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ప్రధాని నివాసాలను చుట్టుముట్టారు. దీంతో పోలీసులు కాల్పులు జరపడంతో 19 మంది మృతి చెందారు. అయినప్పటికీ.. నేపాల్ ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. రెండోరోజు మంగళవారం కూడా పెద్దఎత్తున యువత వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలిపారు. ఉదయం 8.30 గంటల నుంచే పార్లమెంటు- వెలుపల రోడ్లని ఆందోళనకారులు నిర్బంధించారు. కలంకి వంటి ప్రాంతాలతోపాటు- మరికొన్ని ప్రాంతాల్లో కూడా ఆందోళనకారులు రోడ్లను నిర్బంధించారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో భారత ప్రభుత్వం మంగళవారం నేపాల్‌లోని భారత పౌరులకు కీలక సూచన జారీ చేసింది. భారత విదేశాంగ శాఖ అధికారిక ప్రకటనలో నేపాల్‌లోని పరిస్థితిని గమనిస్తున్నామని తెలిపింది. ఈ క్రమంలో అక్కడ ఉన్న భారతీయులు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ సూచనలు, నిబంధనలను పాటించాలని తెలిపింది. ఇలాంటి సమయంలో ప్రతి ఒక్కరు
సహనంతో వ్యవహరించి, సమస్యలను శాంతియుతంగా, చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ఆశిస్తున్నామని వెల్లడించింది. దీంతోపాటు మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు- వెల్లడించింది. అత్యవసర ప్రయాణాలు తప్పించి, నిరసనలు జరిగే ప్రాంతాలకు దూరంగా ఉండాలని కోరింది. శాంతియుత వాతావరణం తిరిగి నెలకొనేంతవరకూ జాగ్రత్తలు తీసుకోవాలని విదేశాంగశాఖ కోరింది. నేపాల్‌లో ఉన్న భారతీయ పౌరుల భద్రతే ప్రధానం అన్న నమ్మకంతో ఈ అడ్వైజరీని జారీ చేసింది. మొదట్లో ఈ ప్రదర్శనలు శాంతియుతంగానే జరిగాయి. కానీ, కొందరు ఆందోళనకారులు పోలీసు బ్యారికేడ్‌లను దాటి నిషేధిత పార్లమెంట్ ప్రాంతాల్లోకి వెళ్లారు. అక్కడ కొంతమంది నీటి బాటిళ్లు, చెట్ల కొమ్మలు పోలీసుల మీదకు విసిరారు.

## ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం

హైదరాబాద్: ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఏసీబీ స్పీడ్ పెంచింది.ఈ కేసుకు సంబంధించిన నివేదికను ఏసీబీ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి అందించారు. ప్రాసిక్యూషన్ అనుమతి ఇవ్వాలని నివేదిక పంపారు. ఇప్పటికే మాజీ మంత్రి కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అరవింద్‌ను మూడు సార్లు ఏసీబీ ప్రశ్నించింది. అనుమతి రాగానే ఇద్దరిపై ఏసీబీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయనున్నట్టు- సమాచారం. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంపై 2024 డిసెంబరు 18న ఏసీబీ కేసు నమోదు చేసింది. ఏ1గా కేటీ-ఆర్, ఏ2గా ఐఏఎస్ అర్విందకుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై నమోదైంది. 9 నెలల పాటు- ఈ కేసును విచారించిన ఏసీబీ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఈ కేసులో కేటీ-ఆర్, ఐఏఎస్ అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి, కిరణ్ రావు, ఎఫ్ఈఓ లను ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ అనుమతి కోసం ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చింది.. గవర్నర్ అనుమతి రాగానే ఫార్ములా ఈ కార్ రేసులో నిందితులపై చార్జ్ షీట్ దాఖలు చేసే అవకాశం ఉంది.

# గ్రూప్-1 పరీక్షలు తిరిగి నిర్వహించాలి



హైదరాబాద్,:టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక గుణపాఠమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నిరుద్యోగ యువతకు న్యాయం లభించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. హైకోర్టు తీర్పు నిజంగా హర్షించదగినది. గతంలో గ్రూప్-1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయని నిరుద్యోగులు సాక్షాధారాలతో సహా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ, టీఎస్పీఎస్సీ మొండిగా వ్యవహరించింది. నిరుద్యోగుల ఆరోపణలను, వారు లేవనెత్తిన అంశాలను పట్టించుకోకుండా మూర్ఖంగా ముందుకు పోయిందని కేటీఆర్ విమర్శించారు. నిరుద్యోగులు లేవనెత్తిన ఏ అంశాన్ని పట్టించుకోకుండా వారిపై కేసులు పెట్టి, అణచివేతకి, లాఠీఛార్జీలకి గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు హైకోర్టు ఇచ్చిన తీర్పుకు ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. ఈరోజు హైకోర్టు తీర్పుతో నిరుద్యోగులకు న్యాయం జరిగిందని, ఇది ముమ్మాటికీ గ్రూప్-1 బాధితుల అలుపెరగని పోరాటానికి దక్కిన గెలుపు అని ఆయన పేర్కొన్నారు.పరీక్షా కేంద్రాల కేటాయింపు, హాల్ టికెట్ల జారీ, పరీక్షా ఫలితాల్లోని అక్రమాల వంటి అనేక ఆరోపణలను, సాక్షాదారులను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పు ప్రభుత్వ వైఫల్యానికి అద్దం పడుతుందని కేటీఆర్ అన్నారు. లోపభూయిష్టమైన పద్ధతులతో పరీక్షలు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటు-న్న రేవంత్ రెడ్డి, ఈ కోర్టు తీర్పునకు మీ సమాధానం ఏంటి? హడావుడిగా పరీక్షలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడిన మీ నిర్లక్ష్య వైఖరికి నేడు విద్యార్థులు నష్టపోతున్నారని ఆయన మండిపడ్డారు. గ్రూప్-1 పరీక్షల్లోని అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడిన బాధితులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉన్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. అత్యంత కీలకమైన గ్రూప్-1 ఉద్యోగాలను అంగట్లో సరుకు మాదిరిగా అమ్ముకోవాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల స్వార్థానికి హైకోర్టు తన తీర్పు ద్వారా అడ్డుకట్ట వేయడం చారిత్రక నిర్ణయమని ఆయన అన్నారు. 'ఎన్నికల ముందు, తర్వాత ఉత్త మాటలు చెప్పి నిరుద్యోగులను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ తీర్పు ద్వారా బుద్ధి కలగాలని కేటీఆర్ అన్నారు. ఇచ్చిన హామీల సంగతి దేవుడెరుగు, కనీసం ఉద్యోగాలను భర్తీ చేయడం, అక్రమాలు లేకుండా పరీక్షలను ఎలా నిర్వహించా లో కూడా చేతగాని ఈ ప్రభుత్వ అసమర్థతను రాష్ట్ర యువత, విద్యార్థులు గుర్తిస్తున్నారన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు 8 నెలలలోపు రీ-వాల్యుయేషన్ లేదా రీ-మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని కోరుతూ, తక్షణమే చర్యలు తీసుకోవాలని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో జరిగిన తప్పులకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్
చేశారు. అనవసర పట్టుదలకు పోకుండా హైకోర్టు లేవనెత్తిన అనేక లోపాలను దృష్టిలో ఉంచుకొని తీర్పును వెంటనే అమలు చేసేందుకు ప్రయత్నం చేయాలి. ఈ అంశంలో విద్యార్థులు కోరుతున్న తీరుగా చర్యలు తీసుకోవాలని కేటీ-ఆర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మళ్లీ అప్పీళ్లు, కోర్టు కేసులు అంటూ యువతకు అన్యాయం చేయవద్దని కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు. విద్యార్థులు డిమాండ్ చేస్తున్న తీరుగా వెంటనే గ్రూప్ వన్ పరీక్షలను తిరిగి నిర్వహించి వేగంగా పూర్తి చేయాలని కేటీఆర్ కోరారు.

# ప్రజాసంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పాలన




అనంతపురం: ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఏపీ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. మాజీ సీఎం జగన్ రెడ్డి ప్యాలెస్ నుంచి బయటకు వస్తే పూర్తి వాస్తవాలు తెలుస్తాయని.. అంతేగానీ తప్పుడు ప్రచారాలు చేస్తే మాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం బుధవారం అనంతపురంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో ఏపీ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సభా ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు- చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. డ్రోన్ వ్యవస్థ ద్వారా తొలిసారిగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.
ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. 6 వేల మంది పోలీసులతో సూపర్ 6 సూపర్ హిట్ సభకు పటిష్ట భద్రత ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు. 15 నెలల్లో రాష్ట్రంలో మాదక ద్రవ్యాల సరఫరాను పూర్తిగా నియంత్రించామన్నారు. సోషల్ మీడియా నియంత్రణకు త్వరలోనే చట్టం రాబోతోందని మంత్రి పేర్కొన్నారు. ఫేక్ ప్రచారాలు చేసే వారిని ఖచ్చితంగా నియంత్రిస్తామన్నారు. అనంతరం, పార్కింగ్ ప్రదేశాలతోపాటు- వీఐపీల భద్రతా ఏర్పాట్ల వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అలాగే, సభ కారణంగా ఎక్కడా ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి అనిత కీలక ఆదేశాలు జారీ చేశారు. అరాచకం, విధ్వంసానికి జగన్.. అభివృద్ధి, సంక్షేమానికి చంద్రబాబు కేరాఫ్ అడ్రస్ అని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాయలసీమ ప్రాంతంలో వైకాపా పూర్తిగా పట్టుకోల్పోయిందని చెప్పారు. అనంతపురంలో బుధవారం 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' విజయోత్సవ సభ నిర్వహించనున్న నేపథ్యంలో మీడియాతో ఆయన మాట్లాడారు. తెదేపాకు పట్టున్న రాయలసీమలో మరింత పట్టుబిగించేలా సభ జరుగుతోంది. గతంలో ఎన్టీఆర్.. ఇప్పుడు చంద్రబాబు, బాలకృష్ణ రాయలసీమ నుంచి ప్రాతినిధ్యం వహించారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు
చేశామని పయ్యావుల తెలిపారు. రానున్న రోజుల్లో రాయలసీమలో వైకాపా జీరోకి పడిపోనుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీ-సీ ఎన్నికల దెబ్బ నుంచి వైకాపా ఇంకా కోలుకోలేదు. సూపర్ 6.. సూపర్ హిట్ సభకు అనంతపురం ఆతిథ్యం ఇవ్వడం సంతోషం. జగన్ అరాచకాలపై ప్రజలకు ఇంకా కోపం పోలేదని సురేంద్రబాబు అన్నారు.

# సంఘ్‌తో ఆరంభమైన రాజకీయ జీవితం

**బిజెపిలో అత్యంత సీనియర్‌గా..నమ్మకస్తుడిగా పేరు**

**రాధాకృష్ణన్ ను ఎంపిక చేసి..గెలిపించిన ఎన్‌డిఎ**

న్యూఢిల్లీ: బలమైన సంఘ్ నేపథ్యమున్న తమిళనాడు నేత సి.పి.రాధాకృష్ణన్ భారత 17వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. పార్టీకి అత్యంత విధేయుడిగా పేరుంది. ధన్‌ఖడ్ రాజీనామాతో ఏర్పడిన ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కోవడానికి భాజపా ఆయన్ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బరిలో నిలిపి గెలిపించింది. 1957 అక్టోబర్ 20న తమిళనాడులోని తిరుప్పూర్‌లో సి.కె.పొన్నుస్వామి-జానకి దంపతులకు రాధాకృష్ణన్ జన్మించారు. రాధాకృష్ణన్ 16 ఏళ్ల వయసులో తొలిసారి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, భారతీయ జన సంఘ్ సంస్థలతో కలిసి పనిచేశారు. ఆయన 1974లో సంఘ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ-సభ్యుడిగా కూడా వ్యవహరించారు. ఆ తర్వాత భాజపాను స్థాపించడంతో దానిలో చేరారు. 1998 లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడు కోయంబత్తూర్ స్థానం నుంచి భారతీయ జనతా పార్టీ టికెట్‌పై పోటీ- చేసి 1.5 లక్షల ఆధిక్యంతో విజయం సాధించారు. డీఎంకే నేత రామనాథన్‌ను నాడు ఓడించారు. ఆ ఎన్నికల్లో రాష్ట్రం నుంచి గెలిచిన ముగ్గురు భాజపా ఎంపీల్లో రాధాకృష్ణన్ కూడా ఒకరు. రాజకీయ మార్పుల కారణంగా 1999లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఆయన 55,000 ఓట్ల మెజార్టీతో గెలిచారు. రెండు సార్లు అటల్ బిహారీ వాజ్‌పేయీ సర్కారులో కేంద్ర మంత్రి అవకాశం త్రుటిలో చేజారింది. నాటి ప్రధానికి సన్నిహితుడిగా ఆయనకు పేరుంది. ఐరాస 58 సెషన్‌లో పాల్గొన్న పార్లమెంటరీ బృందంలో ఆయన సభ్యుడు. 2003 అక్టోబరులో ఐరాస జనరల్ అసెంబ్లీలో ప్రసంగించారు. మానవీయ, విపత్తు సహా సమన్వయంపై నాడు మాట్లాడారు. 2004 తర్వాత నుంచి ఆయన తిరిగి పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించలేదు. భాజపా తమిళనాడు శాఖకు ఆయన 2004, 2007లో రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. రాధాకృష్ణన్ సేవలను గుర్తించిన మోదీ సర్కారు 2023లో ఝార్ఖండ్ గవర్నర్‌గా నియమించింది. దాదాపు ఏడాదిన్నర అక్కడ పనిచేసిన తర్వాత గతేడాది మార్చిలో తమిళసై సౌందర రాజన్ రాజీనామాతో తెలంగాణ, పుదుచ్చేరి బాధ్యతలను ఆయనకే అప్పగించారు. కానీ, జులైలో ఆయన్ను మహారాష్ట్రకు పూర్తి స్థాయి
గవర్నర్‌గా నియమించారు. మిగిలిన రాష్ట్రాల బాధ్యతలను ఇతరులకు అప్పగించారు. ఆయన కాలేజీ సమయంలో టేబుల్ -టెన్నిస్ ఛాంపియన్. బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌ను పూర్తి చేశారు.
జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేయడం అధికార ఎన్డీయేను ఇబ్బందికి గురి చేసింది.ఈ నేపథ్యంలో పార్టీకి అత్యంత నమ్మకస్తుడైన రాధాకృష్ణన్‌ను ఆ స్థానం భర్తీ చేసేందుకు ఎంపిక చేశారు.

# 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

హైదరాబాద్: ఈ నెల 17వ తేదీన నిర్వహించే తెలంగాణా ప్రజాపాలన దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు- చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ఏర్పాట్లపై మంగళవారం డా.బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవీ గుప్తా, డీజీపీ డా. జితేందర్, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ఇంటలిజెన్స్ అడిషనల్ డీజీ శివధర్ రెడ్డి, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో సి.ఎస్. రామకృష్ణారావు మాట్లాడుతూ, ఈనెల 17 తేదీన ఉదయం గన్‌పార్క్ లోని అమరవీరుల స్తూపం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నివాళులు అర్పిస్తారని, అనంతరం పబ్లిక్ గార్డెన్ లో జరిగే ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొంటారని వివరించారు. గన్÷-పార్క్ వద్ద జరిగే కార్యక్రమానికి జీ.హెచ్.ఎం.సి కమిషనర్ నోడల్ అధికారిగా ఉంటారని, గన్÷-పార్క్ కు ఫ్లోరల్ డెకరేషన్ తో పాటు-, షామియానా తదితర ఏర్పాట్లు- చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా నగరంలోని అని ప్రధాన కార్యాలయాలు, విగ్రహాలు, పర్యాటక ప్రదేశాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని అన్నారు. పబ్లిక్ గార్డెన్ లో నిర్వహించే సమావేశానికి తగు ఏర్పాట్లను చేపట్టాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తిదాయకంగా జరిగేలా చూడాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు.
నిరంతర విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు- తగు తాగునీరు, శానిటేషన్ ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు- చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి వీవీఐపీలతో పాటు- ప్రజాప్రతిధులందరికీ ఆహ్వాన పత్రికలను అందచేయాలని ఆదేశించారు. ఈ సమావేశానికి ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, మున్సిపల్ శాఖ కార్యదర్శి ఇలంబర్తి, ప్రోటోకాల్ శాఖ డైరెక్టర్ శివలింగయ్య, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, ఎస్.పి.డీసీ.ఎల్ ఎండి ముష్రాఫ్, జలమండలి ఎండి అశోక్ రెడ్డి తదితర అధికారులు హాజరయ్యారు.

## వేగంగా శాసనమండలి పునరుద్ధరణ పనులు

**పరిశీలించిన గుత్తా సుఖేందర్,స్పీకర్ గడ్డం ప్రసాద్ రావులు**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రాంగణములోని పాత అసెంబ్లీ పనులు చురుకుగా సాగుతున్నాయి. దీనిని మండలిగా మార్చేందుకు పునరుద్ధరణ పనులు చేపట్టారు. తెలంగాణ శాసన పరిషత్ భవనం (హెరిటేజ్ బిల్డింగ్) పునర్నిర్మాణ పనులను తెలంగాణ శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, పరిషత్ డిప్యూటీ- చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ , లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు మంగళవారం పరిశీలించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదే సమయంలో హెరిటేజ్ భవనం అయినందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రానున్న సమావేశాలు ఈ భవనంలో నిర్వహించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనులను పరిశీలించడానికి వస్తారని, పనులలో ఎలాంటి జాప్యం చేయకుండా , వేగంగా పూర్తిచేసి శాసన మండలి అధికారులకు అప్పగించాలని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. అనంతరం ఆర్అండ్ బి అధికారులు, అగాఖాన్ సంస్థ ప్రతినిధులతో అసెంబ్లీ స్పీకర్ చాంబర్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**ఏర్పాట్లను సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు**

హైదరాబాద్: ఈ నెల 17వ తేదీన నిర్వహించే తెలంగాణా ప్రజాపాలన దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు- చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ఏర్పాట్లపై మంగళవారం డా.బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవీ గుప్తా, డీజీపీ డా. జితేందర్, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ఇంటలిజెన్స్ అడిషనల్ డీజీ శివధర్ రెడ్డి, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో సి.ఎస్. రామకృష్ణారావు మాట్లాడుతూ, ఈనెల 17 తేదీన ఉదయం గన్‌పార్క్ లోని అమరవీరుల స్తూపం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నివాళులు అర్పిస్తారని, అనంతరం పబ్లిక్ గార్డెన్ లో జరిగే ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొంటారని వివరించారు. గన్÷-పార్క్ వద్ద జరిగే కార్యక్రమానికి జీ.హెచ్.ఎం.సి కమిషనర్ నోడల్ అధికారిగా ఉంటారని, గన్÷-పార్క్ కు ఫ్లోరల్ డెకరేషన్ తో పాటు-, షామియానా తదితర ఏర్పాట్లు- చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా నగరంలోని అని ప్రధాన కార్యాలయాలు, విగ్రహాలు, పర్యాటక ప్రదేశాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని అన్నారు. పబ్లిక్ గార్డెన్ లో నిర్వహించే సమావేశానికి తగు ఏర్పాట్లను చేపట్టాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తిదాయకంగా జరిగేలా చూడాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. నిరంతర విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు- తగు తాగునీరు, శానిటేషన్ ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు- చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి వీవీఐపీలతో పాటు- ప్రజాప్రతిధులందరికీ ఆహ్వాన పత్రికలను అందచేయాలని ఆదేశించారు. ఈ సమావేశానికి ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, మున్సిపల్ శాఖ కార్యదర్శి ఇలంబర్తి, ప్రోటోకాల్ శాఖ డైరెక్టర్ శివలింగయ్య, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, ఎస్.పి.డీసీ.ఎల్ ఎండి ముష్రాఫ్, జలమండలి ఎండి అశోక్ రెడ్డి తదితర అధికారులు హాజరయ్యారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి



న్యూఢిల్లీ: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఈమేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ- అయ్యారు. రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల సంభవించిన నష్టంపై ఆర్థికమంత్రికి నివేదిక అందజేశారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కె.రఘువీర్‌రెడ్డి, బలరాం నాయక్ తదితరులు సీఎం వెంట ఉన్నారు. రేవంత్‌రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయ్యారు.ఈ భేటీ-లో పలు కీలక అంశాలపై చర్చించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు , వరదల వల్ల సంభవించిన నష్టానికి సంబంధించి ప్రాథమిక అంచనాలను ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కి ఇచ్చింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. తెలంగాణలో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ భేటీలో రాష్ట్రంలోని వివిధ ఆర్థిక, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, గత ప్రభుత్వం తీసుకున్న అధిక వడ్డీ రుణాలను రీస్ట్రక్చర్ చేయాలని, అలాగే, తెలంగాణలో విద్యారంగ అభివృద్ధికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రిని కోరారు. గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు తీసుకున్న అప్పులు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారాయని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు. ఈ రుణాల చెల్లింపులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, వాటిని తిరిగి చెల్లించడానికి లోన్ రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యారంగం అభివృద్ధికి కేంద్రం అండగా నిలబడాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యంగా, యంగ్ ఇండియా స్కూల్స్, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి ...30 వేల కోట్లు- మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ-వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే యంగ్ ఇండియా స్కూల్స్ పథకం ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని, ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయని ఆయన తెలిపారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉందని, మొత్తం 2.70 లక్షల మంది విద్యార్థులు ఈ పాఠశాలల్లో లబ్ధి పొందుతారని చెప్పారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి ...21 వేల కోట్లు- ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అలాగే, రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, మౌలిక వసతుల కల్పనకు ...9 వేల కోట్లు- అవసరమని సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు-, పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# దిగ్బంధం.

**- పిఎఫ్ డబ్బులు మూ డెళ్ళుగా జమ చేయని యాజమాన్యం.**



**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి:**

గత మూడెళ్ళుగా బీడీ కార్మికులతో పనులు చేయించుకుంటూ పిఎఫ్ ఖాతాలో డబ్బులు జమ చేయకుండా తాజ్ బీడి కంపెనీ యాజమాన్యం చట్టవిరుద్ధంగా వ్యవహరుస్తుందని తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. 14 క్వింటాళ్ల ఆకు, కార్మికులకు చెల్లించవల్సిన బట్వాడా ను ఇవ్వకుండాను, గత రెండేళ్లుగా అరోగ్యం సహకరించక పోవడంతో పలువురు రాజినామాలు చేసుకున్న కార్మికులకు నేటి వరకు డబ్బులు ఇవ్వకుండా తాజ్ బీడి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం డిచ్ పల్లి లోని కంపెనీని వద్ద యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ, మూడు నెలల క్రితం డిల్లీలో సిఐటియు ఆలిండియా నాయకులతో జరిగిన చర్చల సందర్భంగా రేండు నేలల్లోనే సమస్యలను పరిష్కరిస్తమని యాజమాన్యం హామీ ఇచ్చిందని అన్నారు. కానీ మూడు నెలలు దాటిన ఇచ్చిన హామీ అమలు చేయడం లేదన్నారు. బీడీ పరిశ్రమకు నమ్ముకుని తాజ్ కంపెనీ లో జిల్లా వ్యాప్తంగా దాదాపు రేండు వేల మంది బీడీ కార్మికులు పనిచేస్తున్నారని, అలాంటి వారికి పిఎఫ్ చెల్లించకుండా మీన మేషలు లెక్కిస్తున్నారని మండిపడ్డారు. బీడి పరిశ్రమలో పనిచేసే కార్మికులు అనేక సార్లు వినతి పత్రాలు, ధర్నాలు, రాస్తారోకోలు, చర్చలు జరిపిన యజమాన్యం మాత్రం తమ తీరు మార్చుకోవడం లేదన్నారు. బీడీ పరిశ్రమలో పనిచేసే కార్మికులందరూ పేద బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారున్నారని, ఎన్నో రోగాలను, కష్టాలను అధిగమిస్తూ అరోగ్య సమస్యలను వెంటాడుతున్నబీడీ పరిశ్రమలో పనిచేస్తున్నారని అన్నారు. అనంతరం తాజ్ కంపెనీ యజమాన్యంతో చర్చలు జరిగాయి. మొత్తం కార్మికులకు చెల్లించవలసిన బకాయిలను నెలలో పు దసరా కంటే ముందు అందజేసే విధంగా చూస్తామని యాజమాన్యం, మేనేజర్ హామీ ఇచ్చారు.




## ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసిన ఎంపీ అరవింద్.

**వేగుచుక్క న్యూస్:**

ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పార్లమెంట్ లో జరిగిన పోలింగ్ ప్రక్రియలో మంగళవారం ఎంపీ అరవింద్ ఓటు వేశారు.

## హిమ్మత్ లాల్ బీడీ కంపెనీ వద్ద ధర్నా.



కార్మికుల సమస్యలు పరిష్కరించాలని టియుసిఐ డిమాండ్.

**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి**

: హిమ్మత్ లాల్, మణిలాల్ టొబాకో పరిశ్రమలో పనిచేస్తున్న బీడీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని డిచ్ పల్లి మండల కేంద్రంలోని బీడీ కంపెనీ కార్యాలయం ముందు మంగళవారం తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.రాజేశ్వర్, ఎం.వెంకన్న లు మాట్లాడుతూ, హిమ్మత్ లాల్ బీడీ కంపెనీ యాజమాన్యం కార్మికులపై వివక్ష చూపుతుందన్నారు. కార్మికులకు సరిపడా పని దినాలను, నాణ్యమైన తునికాకు, ధారం ఇవ్వడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతినెల కూలీ చెల్లింపులు జరగడం లేదన్నారు. వెంటనే పనిదినాలు పెంచాలని, అవసరమైనంత నాణ్యమైన తునికాకు, అందివ్వాలని, మూడు నెలల కూలీబకాయిలు ఇప్పించాలని, కార్మికులకు లాగ్ బుక్స్, వేజ్ స్లిప్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కంపెనీ మేనేజర్ నాయకులతో చర్చలు జరిపి తక్షణమే పనిదినాలను పెంచుతామని, రెండు నెలల బకాయిలు వెంటనే ఇస్తామని, మిగతా డిమాండ్లు యాజమాన్యంతో చర్చించి, నెలరోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి డి.కిషన్, జిల్లా నాయకులు పి.సాయిరెడ్డి, నాయకులు సాయిబాబా, లక్ష్మి, సుజాత, గంగామణి, అనసూయ, జమున, శ్యామల రాధిక తదితరులు మరియు బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# దసరా పండక్కి స్పెషల్ ట్రైన్..



తెలంగాణ: రెండు తెలుగు రాష్ట్రాల్లో దసరా పండగ హడావుడి మ్మొదలైంది. అప్పుడే బస్సులు, ట్రైన్లలో ముందస్తు రిజర్వేషన్లు ప్రారంభమయ్యాయి. సొంతూళ్లకు వెళ్లే చాలా మంది అడ్వాన్స్ రిజర్వేషన్లు చేసుకుంటున్నారు. ఇక పండుగ సీజన్ సమీపిస్తుండటంతో ట్రైన్లలో ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగింది. టికెట్లు దొరక్క, రైళ్ల కోసం గంటల తరబడి ఎదురుచూసే వలస కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మధ్య రైల్వే ఒక శుభవార్త చెప్పింది. మహారాష్ట్రలోని ముంబయి, బీవండి ప్రాంతాల్లో జీవనోపాధి కోసం వెళ్లిన వేలాది మంది వలస కార్మికులకు ప్రయోజనం కలిగేలా ముంబయి-కరీంనగర్ మధ్య ప్రత్యేక రైలును నడపనుంది. ఈ రైలు ఈ నెల 30 నుంచి నవంబరు 25 వరకు ప్రతి మంగళవారం అందుబాటులో ఉంటుంది. రైలు నంబరు 01153 ముంబయి నుంచి కరీంనగర్‌కు ప్రతి మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటలకు ముంబయిలోని లోక్‌మాన్య తిలక్ టెర్మినల్ నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8.30 గంటలకు కరీంనగర్‌కు చేరుకుంటుంది. కరీంనగర్ నుంచి ముంబయికి బుధవారం సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరి గురువారం మధ్యాహ్నం 1.40 గంటలకు ముంబయి చేరుకుంటుంది. ఈ రైలు మార్గమధ్యలో కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల్లో ఆగుతుంది. ఈ ట్రైన్ కేవలం పండుగ రద్దీని తగ్గించడమే కాకుండా, బాసర, నాసిక్, షిర్డీ వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకు కూడా అనుకూలంగా ఉంటుంది. ప్రస్తుతానికి ఈ రైలు కరీంనగర్ వరకు మాత్రమే నడుస్తున్నప్పటికీ దీన్ని కాగజ్‌నగర్ వరకు పొడిగిస్తే ఉత్తర తెలంగాణ జిల్లాలైన ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి ప్రయాణికులకు కూడా మహారాష్ట్ర నుంచి కనెక్టివిటీ లభిస్తుంది. కరీంనగర్‌లో ఈ రైలు 9 గంటల పాటు నిలిచి ఉంటుంది. ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకుని కాగజ్‌నగర్ వరకు రైలును నడిపితే అదనంగా 4 నుంచి 5 గంటల సమయం పడుతుంది. కాగజ్‌నగర్‌లో వాటరింగ్ వంటి సదుపాయాలు కూడా అందుబాటులో ఉండటం దీనికి సానుకూలం. అలాగే ప్రధాన పట్టణమైన జగిత్యాల లో కూడా రైలుకు హాల్టింగ్ కల్పిస్తే ఈ ప్రత్యేక రైలు ప్రయోజనం మరింత నెరవేరుతుందని ప్రయాణికులు కోరుతున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పండుగలకు స్వగ్రామాలకు వచ్చే వారికి, తిరిగి పని ప్రదేశాలకు వెళ్లే వారికి ఈ ప్రత్యేక రైలు చాలా ఉపశమనం కలిగిస్తుందని రైల్వే అధికారులు తెలిపారు. ఈ నిర్ణయంతో వేలాది మంది ప్రయాణికుల పండుగ ప్రయాణం సుఖమయం కానుంది.

# వడ్డేరులను ఎస్టీ జాబితాలో చేర్చాలి.

**పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కు వినతి.**

**పాల్గొన్న జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు పిట్ల శ్రీధర్.**



**వేగుచుక్క న్యూస్, హైదరాబాద్:**

వడ్డేరులను ఎస్టీ జాబితాలో చేర్చాలనీ, ఇతర సమస్యలను పరిష్కరించాలని జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు పిట్ల శ్రీధర్ కోరారు. ఈ మేరకు మంగళవారం పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను జాతీయ వడ్డెర సంఘం నాయకులతో కలిసి సన్మానించిన నాయకులు, పలు విషయాలపైన చర్చించిన అనంతరం క్రింది విషయాలపై వినతి పత్రం సమర్పించారు.

**వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి.**

ప్రతి వడ్డెరకి నాణ్యమైన ఉచిత విద్య, నాణ్యమైన ఉచిత వైద్యం ప్రభుత్వమే ఫ్రీ గా అందించాలి. ఇపుడు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో (సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్ లలో) వడ్డేరులకు తగిన ప్రాధాన్యత ఇచ్చి ఎక్కువ సీట్లు కేటాయించాలి, నామినేటెడ్ పదవుల్లో కూడా వడ్డేరులకు ప్రాధాన్యత ఇవ్వాలిలి...

అర్హులైన ప్రతి వడ్డెరకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి ( హైదరాబాద్ లో, జిల్లాలలో, గ్రామాలలో).

మైనింగ్ లో హక్కులు కల్పిస్తూ వడ్డేరులకు ఉన్న 20%రిజర్వేషన్ జీఓను వెంటనే అమలు చేయాలి. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో తగ్గించిన రిజర్వేషన్ ను మార్చేసి, వడ్డేరులకు 20% రిజర్వేషన్ తో పనులు కేటాయించాలి.

50 సంవత్సరాలు నిండిన ప్రతి వడ్డెర కార్మికులకు పెన్షన్ అనేది ఇస్తూ,అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే 20 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి.

అత్తాపూర్ లో వడ్డేరులకు, వడ్డెర విద్యార్థుల వసతి గృహం కొరకు ప్రభుత్వం కేటాయించిన 650 గజాల స్థలంలో 10 కోట్ల రూపాయలతో (వడ్డెర భవన్) బిల్డింగ్ ను ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలి. ఉప్పల్ బగాయత్ లో వడ్డేరులకు కేటాయించిన 1 ఎకరా స్థలంలో 20 కోట్లతో ప్రభుత్వమే భవనం నిర్మించి వృత్తి శిక్షణ కేంద్రంగా లేదా ఏదైనా వడ్డేరుల అవసరానికి యోగ్యమైన భవనాన్ని నిర్మించి ఇవ్వాలి.

వడ్డేరులకు చేతి వృత్తి అనేది లేకుండా పోయింది కాబట్టి అధునాతనతమైన యంత్రాలు జేసీబీలు, హిటాచి లు, కాంప్రేషర్ బండ్లు, ట్రాక్టర్ లు బ్లాస్టింగ్ బోర్ బండ్లు లాంటి పరికరాలు సబ్సిడీ పై ప్రభుత్వం ఇవ్వాలి.రాష్ట్రంలోని అర్హులైన ప్రతి వడ్డెరలకు లేబర్ కార్డులను ప్రభుత్వమే ఉచితంగా ఇప్పించాలి. వడ్డేరులకు సామాజిక భద్రత కల్పించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు పిట్ల శ్రీధర్ తో పాటు గౌరవ అధ్యక్షులు రూపానీ లోకానాధం, రాష్ట్ర అధ్యక్షులు వల్లేపు శివకుమార్, జాతీయ కార్యదర్శి బత్తుల లక్ష్మి కాంతయ్య, నాయకులు పల్లపు రమేష్, దండుగుల శేఖర్, ముద్దంగుల ఆంజనేయులు, సంపంగి శంకర్, బోదాసు రవి, గోగుల రమేష్, వరికుప్పల సుధాకర్, వరికుప్పల భాషయ్య, గుంజి నరసింహ, దండుగల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# 4లైన్ల రోడ్డు 8లైన్లుగా

తెలంగాణ: రాజీవ్ రహదారి ఉత్తర తెలంగాణ జిల్లాలకు ముఖ్యమైన రహదారి అయినప్పటికీ, గత కొన్నేళ్లుగా ప్రమాదాల కేంద్రంగా మారింది. రహదారిపై జరిగే మొత్తం ప్రమాదాల్లో సుమారు 40 శాతం ఈ మార్గంలోనే చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా మలుపుల వద్ద ఎదురెదురుగా వచ్చే వాహనాలు ఢీకొనడం, లేదా వెనుక నుంచి ఢీకొట్టడం వల్ల ఎన్నో ప్రాణాలు బలైపోయాయి. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం రహదారిని సురక్షితంగా మార్చే దిశగా కొత్త చర్యలు చేపట్టాలని నిర్ణయించింది.



**ఎక్స్‌ప్రెస్ హైవే రూపకల్పన**

దాదాపు రూ.400 కోట్ల వ్యయంతో రాజీవ్ రహదారిని ఆధునిక ఎక్స్‌ప్రెస్ హైవేగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని కూడా కలుపుతూ కొత్త విస్తరణ జరగనుంది. ప్రస్తుత నాలుగు లైన్ల రహదారిని 8 లైన్లుగా విస్తరించి, మలుపులు పూర్తిగా తొలగించి, అవసరమైతే భూసేకరణ చేసి నూతన మార్గాన్ని నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. గ్రామాల మధ్యగా వెళ్లే ప్రస్తుత రహదారిని మినహాయించి ఊరి బయట కొత్త ట్రాక్ రూపకల్పనతో ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంది.

గతంలో జరిగిన కొన్ని పెద్ద ప్రమాదాలు ఇప్పటికీ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. నాలుగేళ్ల క్రితం గజ్వేల్ రిమ్మనగూడ వద్ద జరిగిన ప్రమాదంలో లారీ డివైడర్ దాటి మరోవైపు వెళ్ళి 13 మంది మరణించారు. అలాగే ఏడాది క్రితం తిమ్మారెడ్డిపల్లి వద్ద బస్సు డివైడర్‌ను ఢీకొని పల్టీ కొట్టడంతో ఇద్దరు మృతి చెందారు. గౌరారం సమీపంలో జరిగిన ప్రమాదంలో బైక్‌పై ముగ్గురు వ్యక్తులు అగ్నికి ఆహుతయ్యారు. ఈ ఉదంతాలు రహదారి లోపాల తీవ్రతను స్పష్టంగా చూపిస్తున్నాయి.

**నిర్మాణ లోపాలు..**

ఉమ్మడి రాష్ట్ర శాసనమండలి బృందం రెండు సార్లు పరిశీలించినప్పటికీ, రహదారి నిర్మాణంలో జరిగిన లోపాలు ఇప్పటికీ సరిచేయలేదు. డివైడర్ ఎత్తు, వెడల్పు తక్కువగా ఉండటం... సీ ఆకారంలో మలుపులు అలాగే వదిలేయడం, రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వంటి కారణాల వల్లే ప్రమాదాలు పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. దాదాపు దశాబ్దం దాటినా మరమ్మతులు జరగకపోవడం వల్ల పరిస్థితి మరింత విషమించింది.

# వారాహి మాత ఆలయ గర్భగుడిలో "కృష్ణశిల" ప్రతిష్ట.

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త చేతుల మీదుగా పూజ.**





**వేగుచుక్క న్యూస్ నిజామాబాద్:**

నగరంలోని అమ్మ వెంచర్స్‌లో నిర్మాణం జరుగుతున్న శ్రీ వారాహి మాత ఆలయ గర్భగుడికి సంబంధించిన కృష్ణశిల రాయి మంగళవారం ఆలయానికి చేరింది. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పనులు నిరాటంకంగా, శ్రద్ధాభక్తులతో కొనసాగి, త్వరితగతిన పూర్తవ్వాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఆలయ చైర్మన్ మంచాల జ్ఞానేందర్ మాట్లాడుతూ, "వారాహి మాత ఆలయం నిజామాబాద్ ప్రజలకు ఆధ్యాత్మిక శాంతి, విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. గర్భగుడి కృష్ణశిల రాకతో ఆలయ నిర్మాణం కీలక దశలోకి అడుగుపెట్టిందనీ, భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి, మహాకల్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, మహిళా మండల సభ్యులు, వాలంటీర్లు, ఆలయ నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారాహి మాత ఆలయం పూర్తయిన తరువాత నిజామాబాద్ ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత ప్రాచుర్యం పొందుతుందని నిర్వాహకులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

**పవిత్ర కృష్ణశిలతో శ్రీ వారాహి దేవాలయం**

దేవాలయ నిర్మాణానికి ఉపయోగిస్తున్న రాయి మాతూరు ప్రాంతంలోని పవిత్ర కృష్ణశిల. ఇదే కృష్ణశిలతో యాదాద్రి నరసింహ స్వామి దేవస్థానం- భువనగిరి, గోల్డెన్ టెంపుల్ వంటి ప్రసిద్ధ దేవాలయాలు నిర్మించబడిన విషయం విశేషం. ఇలాంటి పవిత్ర కృష్ణశిలతో

ఆలయం నిర్మించడం అనేది శాస్త్రోక్తంగా, ఆధ్యాత్మికంగా గొప్ప విశేషమని పండితులు పేర్కొంటున్నారు.

వేగుచుక్క

# ఘనంగా ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలు.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, సెప్టెంబర్ 9**





: ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం (న్యూ కలెక్టరేట్)లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకల్లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాళోజీ నారాయణ రావు అందించిన సేవలను వక్తలు కొనియాడారు. అంతకుముందు వర్ని చౌరస్తాలో గల కాళోజీ విగ్రహానికి కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ అంకిత్, బీ.సీ సంక్షేమ శాఖ అధికారి నర్సయ్య, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద వాల్గోట్ వరద బాధితులకు "సత్యశోధక్" చేయూత.

**వేగుచుక్క న్యూస్, సిరికొండ, సెప్టెంబర్ 9:**



ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పెద్ద వాల్గోట్ గ్రామంలో వాగు ఉధృత ప్రవాహం వలన తీవ్రంగా నష్టం జరిగిన సుమారు 45 కుటుంబాలకు సత్యశోధక్ పాఠశాల యాజమాన్యం మంగళవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. బాధితుల ఇంటింటికి వెళ్లి పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య నిత్యావసర వస్తువులు సుమారు రూ" 25000 విలువగలవి పంపిణి చేశారు. భారీ వరదల నష్టం జరిగిన కుటుంబాల పరిస్థితి దయనీయమని, మానవతా హృదయంతో దాతలు సహకరించాలని, ప్రభుత్వం బాధిత కుటుంబాలను ఆదుకోవాలనీ నర్సయ్య కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగారామ్ సింగ్ ప్రసాద్ మాజీ సర్పంచ్ గంగాదాస్ గ్రామస్థులు గాదారి నర్సారెడ్డి, పోత్నూర్ లింగం, రియాస్, మొజామిల్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కాళోజీ జయంతి.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**




పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కాళోజీ జయంతి వేడుకలు కమీషనరేటు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పి (అడ్మిన్) బస్వారెడ్డి పాల్గొని కాళోజీ చిత్ర పటానికి పూల దండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బస్వారెడ్డి మాట్లాడుతూ, సగటు మనిషే కాళోజీ కవితా వస్తువు, ప్రజల గొడవను తన గొడవగా చేసుకొన్న కవి అని, తన జీవితం మొత్తం ప్రజాకవిగానే మన్ననలందుకొన్న మహనీయుడు అని అన్నారు. ప్రధానంగా స్వతంత్ర దృష్టి, స్వతంత్ర భావన కాళోజీ కవిత్వానికి వ్యక్తిత్వానికి వన్నెతెచ్చాయనీ పేర్కొన్నారు. భారత ప్రభుత్వం కాళోజీకి పద్మభూషణ్ " బిరుదుతో సత్కరించారనీ అన్నారు. ప్రతి ఒక్కరు బంగారు తెలంగాణ కోసం శ్రమించాలని, భవిష్యత్ తరాలకోసం అనునిత్యం ప్రతి ఒక్కరు కష్టపడాలని, భావి తరాల కోసం బంగారు బాట వేయాలని పోలీస్ శాఖ సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సందర్భంగా ఆఫీస్ సూపరింటెండెంటులు శంకర్, బషీర్, వనజ రాణి, రిజర్వు ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్, తిరుపతి మరియు, సి.సి.ఆర్.బి సిబ్బంది కంట్రోల్ రూమ్ సిబ్బంది మరియు డి.పి.ఓ సిబ్బంది హాజరయ్యారు.

# కాళోజికి న్యాయవాద పరిషత్ ఘన నివాళి.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**



ప్రజల గొడవ గా గళమెత్తిన కాళోజీ హైదరాబాద్ సంస్థాన విమోచన కోసం ఉద్యమం నడిపిన కాళోజీ నారాయణ రావు ప్రజాజీవితం ఆదర్శనీయమని న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ అన్నారు. కాళోజీ111 జయంతి సందర్భంగా మంగళవారం నగరంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ, కవితలు, కథలు రచించి ప్రజా ఉదయమానికి పునాదులు వేశారని కొనియాడారు. నిజామ్ ప్రజా వ్యతిరేక పాలనకు నాటి ఉద్యమ నాయకులతో పోరుబాట నిర్మించారని తెలిపారు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో కలిసిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గా ఏర్పడిన నేపథ్యంలో ఆంధ్ర పాలకుల నిర్లక్ష్యం కారణంగా తెలంగాణ భాషకు,సంస్కృతి కి, వనరులకు జరుగుతున్న నష్టం చూసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గళమెత్తిన గొప్ప వ్యక్తి అని అభివర్ణించారు. కార్యక్రమంలో న్యాయవాదులు రాజ్ కుమార్ సుబేదార్, వసంత్ రావు, నారాయణ దాస్, శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 1 ఫలితాలపై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం.

## పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్.

**వేగుచుక్క న్యూస్:**



గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష ఫలితాలపై హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. గతంలో ప్రకటించిన గ్రూప్ 1 మెయిన్స్ జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ ను రద్దు చేస్తున్నట్టు హైకోర్టు తీర్పు ఇచ్చిందని, జీవో నంబర్ 29 రద్దు చేయాలి, మెయిన్స్ సెలక్షన్స్ లో రిజర్వేషన్స్ పాటించలేదనీ, తెలుగు మీడియం విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందనీ అన్నారు, రివాల్యుయేషన్ కాకుండా గ్రూప్ 1మెయిన్స్ పరీక్షలు మళ్ళీ నిర్వహించాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం మాదిరిగా టీజీపీఎస్సీ అవకతవకలు పాల్పడకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని , వెంటనే ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు.

# విద్యా రంగంలో జిల్లాను అగ్రభాగాన నిలుపుదాం.

**గురుపూజోత్సవంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి పిలుపు.**

**పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్.**

**జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం.**









**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, సెప్టెంబర్ 9 :**

ఉపాధ్యాయ వృత్తికి మించిన వృత్తి సమాజంలో మరేదీ లేదని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ నిజామాబాద్ జిల్లాను విద్యా రంగంలో అగ్రభాగాన నిలుపుదామని నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనందున అంకిత భావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ గురువు స్థానానికి ఉన్న గౌరవాన్ని మరింతగా ఇనుమడింపజేయాలని హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం గురుపూజోత్సవం నిర్వహించారు. జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవగా, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ అంకిత్ తదితరులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి గురుపూజోత్సవానికి శ్రీకారం చుట్టిన మీదట, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ టీచర్లుగా ఎంపికైన 40 మంది ఉపాధ్యాయులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా శాలువాలు, జ్ఞాపికలను బహూకరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ, ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలతో పోలిస్తే, ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు ఎంతో మెరుగైన బోధనా సామర్థ్యం, నైపుణ్యాలు కలిగి ఉన్నారని అన్నారు. వారి సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ ప్రభుత్వ బడులలో చదివే పేద కుటుంబాల పిల్లలకు కూడా నాణ్యమైన విద్యను అందించాలనే బృహత్ సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మ ఆదర్శ పాటశాల కమిటీల ద్వారా కోట్లాది రూపాయలను వెచ్చిస్తూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నారని తెలిపారు. మునుపెన్నడూ లేనివిధంగా రాష్ట్ర బడ్జెట్లో 10 శాతం వరకు నిధులు రూ. 22 వేల కోట్లను విద్యా రంగానికి కేటాయించారని గుర్తు చేశారు. ప్రభుత్వ బడులలో ఆంగ్ల మాధ్యమ బోధనతో పాటు ప్రీ-స్కూల్స్ ను కూడా ప్రభుత్వం అందుబాటులోకి తెస్తోందని తెలిపారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా ఉపాధ్యాయులు సైతం విద్యార్థులకు ఆధునిక, సాంకేతిక విద్యను అందిస్తూ, విద్యా శాఖ ఔన్నత్యాన్ని మరింతగా ఇనుమడింపజేయాలని సూచించారు. సమాజ ప్రగతి, నడవడిక ఉపాధ్యాయుల పైనే ఆధారపడి ఉంటుందని, దీనిని గుర్తెరిగి ప్రతి ఉపాధ్యాయుడు తమ విధులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని అన్నారు. జిల్లాలో విద్యా రంగం పనితీరు ఎంతో సంతృప్తికరంగా ఉందని, ప్రైవేట్ పాఠశాలలతో ప్రభుత్వ బడులు పోటీ పడుతున్నాయని ప్రశంసించారు. అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరికి విద్య ఎంతో అవసరమని, అందుకే ప్రభుత్వం విద్యా హక్కుకు చట్టబద్ధత కల్పించిందని గుర్తు చేశారు.

**రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం.**


గురుపూజోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న బోర్గాం(పి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ ను ఎమ్మెల్యే, కలెక్టర్ అభినందిస్తూ, ఘనంగా సన్మానించారు.

# కళేజా' వున్న కవి "కాళోజి".

## ప్రహ్లాదుడు మొదటి సత్యాగ్రాహి...నరసింహమూర్తి మొదటి నక్సలైట్ అని చాటాడు.

**"నా పదహారో ఏట ఏం చెప్పిన్నో.. ఈ ఎనభై తొమ్మిదో ఏట అదే చెప్తున్న, పౌర హక్కుల సంఘాలలో నాకు సభ్యత్వం లేదు. కాంగ్రెస్లో మాత్రం సభ్యత్వం ఉన్నదా ఆనాడు? పోచమ్మ కాడ నేనే. గణపతి దగ్గర నేనే. అర్య సమాజంలో నేనే. హిందూ మహాసభలో నేనే. పౌరహక్కుల కోసం, పౌరునిగ బతకడం కోసం చేసే పోరటంలో నేనే యాదగిరి నరసింహ్మ స్వామి బ్రహ్మొత్సవం జరిగినప్పుడు అక్కడకు పోయి చెప్పింది కూడా ఇదే....హిరణ్యక శిపుడు మొదటి ఫాసిస్టు, ప్రహ్లాదుడు మొదటి సత్యాగ్రాహి, నరసింహమూర్తి మొదటి నక్సల్కెటు. హింస తప్పు గాని ప్రతి హింస తప్పు గాదు"... కాళోజీ. (20 జులై 2002 హైదరాబాద్లో తెలంగాణ ప్రభాకర్ ఇంట్లో పత్రికా సమావేశంలో కాళోజి అన్న మాటలు).**

**వేగుచుక్క న్యూస్:**




విద్యార్థి దశ నుండి చివరి శ్వాస వరకు ప్రజల పక్షాన నిలబడి ఏ 'ఇజాని' కి కట్టుబడక అసలు సిసలు ప్రజాపక్షపాతిగా తొంభై ఏండ్ల జీవితంలో ఏడు దశాబ్దాలు ప్రజా సమస్యలపై నిరంతరం తపించిన చలనశీలి కాళోజీ నారాయణ రావు. తన జీవన దృక్పథాన్ని 'నేను ప్రస్తుతాన్ని నిన్నటి స్వప్నాన్ని, రేపటి జ్ఞాపకాన్ని, గతానికి శిఖరాన్ని, భావికి ఆధారాన్ని %-% నేను గతిని ప్రస్తుతాన్ని, ఉన్న దాన్ని, బ్రతికున్న దాన్ని, గతాన్ని స్వగతంగా గల దాన్ని, భావిని స్వభావంగా గలదాన్ని అని చెప్తూ, ఒక్క మాటలో 'నేను జీవనాన్ని, జీవ నదాన్ని' అంటాడు కాళోజి. కాళోజి ఏడు దశాబ్దాల కవితా ఉద్యమాన్ని విశ్లేషిస్తే మనకు స్థూలంగా కనబడేవి.ఆంధ్రమహాసభ, నైజాం వ్యతిరేక పోరాటం, రాజ్య హింస, స్వాతంత్ర్యం %-% దానిపై తొలగిన భ్రమలు గాంధేయవాదిగా, నెహ్రూ కుటుంబ పాలన వ్యతిరేకిగా, ఎమర్జెన్సీ, చైనా, పాకిస్థాన్ యుద్ధాలు, తెలంగాణ ఉద్యమం %-% బహుశా తెలుగు సాహిత్యంలో ఇంత విస్తృతమైన ప్రజా ఉద్యమాల పట్ల సానుకూలతతో రచనా వ్యాసంగాన్ని సాగించిన వాళ్ళు బహుకొద్ది మందే అని అంటే అతిశయోక్తి గాదేమో!

**' ప్రజా కవి' అనే మాట నూటికి నూరు పాళ్ళు కాళోజికి వర్తిస్తుంది.**

కాళోజి తన 14వ ఏట వినాయక చవితికి స్కూల్ హెడ్మాస్టర్ సెలవు యివ్వకుంటే దాన్ని నిరసిస్తూ సుమారు 1200 మంది విద్యార్థులతో (సెలవు చీటీలు) లీవ్ లెటర్స్ రాయించి, సంతకాలు, తీసుకొని క్లాస్ టీచర్కు ఇచ్చి తన 'నిరసన' ను తెల్పడంలో మనం అతని చిత్తశుద్ధి, ప్రజాస్వామికత పట్ల ఆకాంక్షను చూడగలం.

1948లో గుల్బర్గా జైల్లో ఖైదీగా వున్న కాళోజి వరంగల్ జిల్లాలోని జనగామ తాలూకాలో గల బైరాన్పల్లి గ్రామంలో రజాకార్లు జరిపిన దృష్కృత్యాలకు, మూకుమ్మడి అత్యాచారానికి చలించి'మన కొంపలారార్చిన / మన స్త్రీల చెరచిన / మన పిల్లలను చంపి / మనల బంధించిన మానవాధములను / మండలాధీశులను / మరచిపోకుండుగ / గుర్తుంచుకోవాలెకసి ఆరిపోకుండ / బుస కొట్టచుండాలె / కాలంబు రాగానె / కాటేసి తీరాలె" .... అంటూ రాసిన కవిత ఆనాడు ఎంతో మంది యువకులకు స్పూర్తినిచ్చింది. ఇంకా...."తిట్టిన నాల్కలను చేపట్టి కోయాలె / కొంగు లాగిన వ్రేళ్ళ కొలిమిలో పెట్టాలె.. తన్నిన కాళ్ళను కండకండగ కోసి కాకులకు వెయ్యాలె.. కాలంబు రాగానే కాటేసి తీరాలె" ... అన్న కవిత చదివిన ప్రతి వ్యక్తీ ఆనాడు రగిలి పోయిన వాస్తవం చరిత్రలో చూస్తాం.

హక్కుల పట్ల జాగరూకత కలవాడు కాబట్టే అత్యవసర పరస్థితి కంటే ముందే జస్టిస్ తార్కుండే లాంటి వారితో కలిసి %ూఖజూ గ్రావశీజూశ్రీవ%'%ం బఅఱశీఅ శీట జఱఅఱశ్రీ ాఱఎవతీఱవం%) వంటి సంస్థల నేర్పాటు చేశాడు.కాళేజి ప్రహ్లాద చరిత్రను పలు సందర్భాల్లో చాలా సమయోచితంగా చెప్తాడు. నిరసన (ప్రహ్లాదుని ప్రయత్నాలు) విఫలమైనప్పుడు పిరికితనం కన్నా 'హింస' నే మేలనే గాంధీవాదంతో కాళోజీ సంపూర్ణంగా ఏకీభవిస్తాడు. విరసం స్థాపన (04 జులై 1970) అఖిల భారత విప్లవ సాంస్కృతిక సంస్థ (ఎఐపిఎల్ఆర్) ఎపిసిఎల్సి, తెరవే లాంటి స్థాపనల్లో గాని కాళోజి ఎన్నడూ వెనుకబడుగు వేయలేదు. విప్లవ కవుల అరెస్టులప్పుడు, భూమయ్య, కిష్టాగౌడ్ల ఉరితీత సందర్భంగా, విప్లవసాహిత్య నిషేధంలో... ఎప్పుడూ కాళోజి ప్రభుత్వ చర్యల్ని నిర్ద్వందంగా ఖండిచేవాడు.

**విద్యార్థి దశలో వినాయక చవితి సెలవుల కోసం పోరాటం.**

ఎంతటి గొప్పకవైనా, పోరాట యోధుడైనా ఏవో కొన్ని ఉద్యమాలకు పరిమితమై పోతాడు. కాని కాళోజి విద్యార్థి దశలో వినాయక చవితి గూర్చి పోరాడినది మొదలు గ్రంథాలయోద్యమం, ఆర్య సమాజ ఉద్యమం, రజాకర్లను ప్రతిఘటించడం, స్టేట్ కాంగ్రెస్ ఉద్యమాలు, సత్యాగ్రహాలు, ఆంధ్ర మహాసభ ఉద్యమం, హైదరాబాద్ విమోచనోద్యమం, ప్రజాస్వామ్య పరిరక్షణోద్యమాలు, ప్రత్యేక తెలంగాణోద్యమం, విప్లవకారులపై జరిగే హింసను ఖండిరచడం, పోరాడడం, హక్కుల పోరాటాలు.... ఇలా జీవిత కాలమంతా ఉద్యమంతో నడిచి, ఉద్యమాల్లో నడిచి ప్రజల పక్షాన నిలబడ్డ నిజమైన ప్రజాపక్షపాతి కాళోజి.

ఆనాడు నిజాం రాజ్యాంలోని రజాకార్ల చర్యల్ని పోలీసు దుశ్కృత్యాలను, హింసను ధైర్యంగా ప్రశ్నిస్తూ %-%'నవయుగంబున నాజీ వృత్తుల, నగ్ననృత్యమింకెన్నాళ్ళు పోలీసు అండన దౌర్జన్యాలు / పోషణబొందే దెన్నాళ్ళు' అనడంలో కాళోజి ధైర్యాన్ని, చిత్తశుద్ధిని మనం కళ్ళారా చూడవచ్చు.'మూతులు నాకుచు / ఆత్మవంచనతో / కట్టిన మాటలు చాలింక / కైత చేత మేల్కొల్పకున్న కాళోజీ కాయం చాలింక' అనడంలో %-% తన కవిత పట్ల తన కమిట్మెంట్ పట్ల అత్యంత విశ్వాసంతో చూడగలం.1972లో జలగం వెంగళ్రావు హోంమంత్రిగా ఉన్నప్పుడు పౌరహక్కుల కార్యకర్తలపై పోలీసులు జరిపిన చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరసిస్తూ %-%గుండెలేని ప్రభుత్వం / గుండా హోమ్ మంత్రి రాకాసి చేష్టలకు / కాఖ్ఖా చేతులు పోలీసులు అంటూ ఘాటుగా స్పందించడం కాళోజీకి చేతన్కెంది.

1975లో దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించి అన్ని రకాల హక్కులకు మంగళం పాడిన నియంత ఇందిరను, ఆమె ప్రభుత్వాన్ని కాళోజి తన పదునైన కవితలతో ఎదురించాడు. అందుకే హింసను చేపట్టిన హిరణ్యకశిపునిపై నరసింహుడు చేసిన ప్రతిహింసను అక్షరాలా సమర్థిస్తా "ఓసీ ప్రభుత్వమా ! దోపిడీ వర్గాలను నువ్వు అదుపులో పెట్టజాలనప్పుడు పీడిత వర్గాలను నేను తిరగబడమంటే తప్పా? బ్లాక్ మార్కెట్ దారుల నల్లబజారు కుబేరుల నువ్వు ఉరిదీయలేనప్పుడు ప్రజానీకాన్ని కసిదీర్చుకొమ్మనడం తప్పా?. రౌడీ నాయకుల నువ్వు పట్టి బంధించలేనప్పుడు ప్రజల్నే సాయుధులు కమ్మనడం తప్పా?. దోపిడిదార్లకే నువ్వు సాయపడుతున్నప్పుడుసాయుధుల్కె నిన్ను మూలంట పెరకమని, నీ అస్థిత్వం లేకుండా చెయ్యమని జనాన్ని ప్రేరేపిస్తే తప్పా? చెప్పు.ప్రతిహింస తప్పెట్లౌనో చెప్పు ... హిరణ్యకశపుని పొట్ట చీల్చిననరసింహుడు చేసిందే ప్రతిహింస, నువ్వు చేస్తున్నది హిరణ్యకశ్యపుని అధికృత హింసనాది అక్షణాధికారం %-% అంటూ రాజ్యాన్ని ప్రశ్నించగల చేవ, సత్తా, కళేజా వున్న మొండి మనిషి కాళోజి.

అన్యాయన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి.. హక్కులను సమర్థించడంలో కాళోజీ ఎప్పుడూ ముందే. అందుకే పాలకుల అడుగులకు మడుగులొత్తే కవిగాయకులెందరో వున్నా %-% తను మాత్రం ప్రజాపక్షం అంటూ 'నా గొడవ' ను నిరతరకంగా అక్షరీకరించిన అక్షర సేనాని కాళోజి."అన్యాయన్నెదిరిస్తే / నా గొడవకు సంతృప్తిఅన్యాయం అంతరిస్తే / నా గొడవకు ముక్తి ప్రాప్తి అన్యాయన్నెదిరించినోడు / నాకు ఆరాధ్యుడుఅంటూ నిక్కచ్చిగా నిలబడ్డ నిజాయితీ కవి.

అన్యాయెన్నెదిరించేవాడు మా వాడ్కెనా, మావో వాడ్కెనా సరే అనడంలో కాళోజి ప్రపంచిక దృక్పథాన్ని చూడగలం.1946లో నిజాం రాజు కమ్యూనిస్టు పార్టీని నిషేధించినప్పుడుప్రజాసంస్థపై పగ సాధించిన / ఫలితము తప్పక బటయడు నిక్కుచునీల్గె నిరంకుశత్వము / నిల్వలేక నేలన్ గూలున్ బేజారైన బీదల వోపిక / పెద్దలపై పిడుగులు రాలున్'అయ్య ! 'బానిస' ను అనిన పౌరుడే / అయ్యా గొంగుక నట్టే అదుమున్ అంటూ రాజ్యాధికారాన్ని ప్రశ్నిస్తూ తస్మాత్ ! జాగ్రత్త ! కాళ్ళ కింద పడి వున్న సామాన్యులు ఎదురు తిరుగుతారు అని హెచ్చరించడం కాళోజి గుండె ధైర్యానికి మచ్చు తునక.ఒకనాడు విశాలాంధ్రను కాంక్షించి భంగపడి ఆంధ్రుల అన్ని రకాల దోపిడీ కుతంత్రాలను లెక్కకు లేని కవితల్లో సమావేశాల్లో ఎండగట్టి 'తెలంగాణ వాది' గా ముద్రపడ్డ కాళోజీని 'నా గొడవ' లో చూస్తాం.సమైక్య పాలనలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని (6) కవితలు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం వివిధ పార్టీల వైఖరిపై (22) కవితలు ప్రజాస్వామ్యం ఓట్లు రాజ్యాంగం (10) కవితలు ఉద్యమ అణచివేతను నిరసిస్తూ (12) కవితలు భాషా సంస్కృతిపై (8) కవితలు కాళోజీ రాసారు.కాళోజి నిరంతర చలనశీలి. కాళోజి ధిక్కార కవి.ప్రజాపక్షపాతిగా నిలబడి జీవితాంతం ప్రజా ఉద్యమాల్లో నడిచి, ప్రజా ఉద్యమాల్లో జీవించి తుది శ్వాస వరకు రాజ్యానెదిరించి పోరాడిన కవి యోధున్ని స్మరించుకుంటూ ముందుకు పోదాం.



ఎనిశెట్టి శంకర్,
9866630739.